31–03–2022,
అమరావతి.

అమరావతి:
వైయస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకంపై క్యాంప్ కార్యాలయంలో సీఎం శ్రీ వైయస్. జగన్ సమీక్ష.

–సమగ్ర సర్వేకు సంబంధించిన వివరాలను సీఎంకు అందించిన అధికారులు.
–సమగ్ర భూసర్వే కోసం అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించిన డ్రోన్‌ని పరిశీలించిన సీఎం
–డ్రోన్ పనితీరుని సీఎంకు వివరించిన అధికారులు

– ఏప్రిల్ 5 కల్లా భూ సర్వేకోసం 41 అత్యాధునిక డ్రోన్లు సర్వేపనుల్లో నిమగ్నమై ఉంటాయి.
– మరింత వేగవంతంగా పనులు చేయడానికి మరో 20 డ్రోన్లను కూడా కొనుగోలు చేస్తున్నామన్న అధికారులు.
– మొత్తంగా భూ సర్వే కోసం 154 డ్రోన్లను వినియోగిస్తామన్న అధికారులు.
– ఇప్పటివరకూ 1441 గ్రామాల్లో డ్రోన్ సర్వే పూర్తి.
– వర్షాకాలం వచ్చేలోగా వీలైనంత మేర డ్రోన్ సర్వే నిర్వహించడానికి ఏర్పాటు చేసుకున్నామన్న అధికారులు.
– రెవిన్యూ విలేజ్ చొప్పున సర్వే చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామన్న అధికారులు.

– సర్వే ఫలితాలు పూర్తిగా అందేలా అదేసమయంలో రికార్డుల స్వచ్ఛీకరణ.
– వెబ్ ల్యాండ్ అప్‌డేషన్, గ్రామ ల్యాండ్ రిజిస్టర్ అప్‌డేషన్, గ్రామ ఖాతా రిజిస్టర్, దీంతోపాటు జగనన్న భూ హక్కు పత్రం ఇవ్వనున్న అధికారులు.
– గ్రామ సచివాలయాల వారీగా భూ వివరాలను అప్‌డేషన్ చేయనున్న అధికారులు.
– దీనివల్ల గతంలో వెబ్‌ల్యాండ్ సందర్భంగా తలెత్తిన సమస్యలకు పరిష్కారం వస్తుందన్న అధికారులు.
– 5200 గ్రామాల్లో 2023 జులై నెలాఖరుకు, 5700 గ్రామాల్లో 2023 ఆగస్టు నెలాఖరు కల్లా, సెప్టెంబరు నెలాఖరు నాటికి 6460 గ్రామాల్లో సర్వే పూర్తిచేసి క్లియర్ టైటిల్స్ ఇచ్చేలా కార్యాచరణ పూర్తిచేసుకున్నట్టు వెల్లడించిన అధికారులు
– ఓఆర్ఐ (ఆర్థోరెక్టిఫైడ్ రాడార్ ఇమేజెస్) చిత్రాల ప్రక్రియ మొదటి విడత గ్రామాల్లో ఈ ఏడాది నవంబర్ నెలాఖరు నాటికి, రెండో విడత గ్రామాల్లో డిసెంబర్ నెలాఖరు నాటికి, మూడోవిడత గ్రామాల్లో జనవరి నెలాఖరు నాటికి పూర్తవుతాయన్న అధికారులు.

ఈ సందర్భంగా సీఎం ఏమన్నారంటే...:
– గతంలో వెబ్‌ల్యాండ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి : సీఎం ఆదేశం.
– అత్యంత పారదర్శక పద్ధతుల్లో ఇది జరగాలి : సీఎం.
– దీంట్లో అనుసరించాల్సిన విధానాలు, ఎస్‌ఓపీలను తయారు చేయాలన్న సీఎం.
– రికార్డులను ఎవ్వరూ మార్చలేని విధంగా, టాంపర్ చేయలేని విధంగా చేయాలన్న సీఎం.
– ఎలక్ట్రానిక్ పద్ధతుల్లోనే కాకుండా, ఫిజికల్ రికార్డులు కూడా తయారుచేయాలన్న సీఎం.
– ఈ ఫిజికల్ డాక్యుమెంట్ కూడా ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్న సీఎం.
– సబ్ డివిజన్‌కోసం దరఖాస్తు పెట్టిన వెంటనే సర్వే జరిగేలా చూడాలన్న సీఎం.
– ఎక్కడా అవినీతికి ఆస్కారం లేకుండా చేయాలన్న సీఎం.
– లంచాలకు తావులేకుండా ఈ వ్యవస్థ నడవాలన్న సీఎం.
– అంతిమంగా సచివాలయాల స్థాయిలో రిజిస్ట్రేషన్లు జరగాలన్న సీఎం.
– ఎక్కడైనా లంచాలు తీసుకుంటే కచ్చితంగా కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనన్న సీఎం.
– భూ సమస్యల పరిష్కారానికి మొబైల్ ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేయాలన్న ముఖ్యమంత్రి
– దీనివల్ల స్థానికంగా ఉన్న సమస్యలు ఎక్కడికక్కడే పరిష్కారం అవుతాయన్న ముఖ్యమంత్రి.
– భూ యజమానులకు క్లియర్ టైటిల్స్ ఇచ్చేనాటికి దాదాపుగా వివాదాలు లేకుండా చూడాలన్న సీఎం.

– ఇందులో భాగంగా న్యాయశాఖను  కూడా ఈ ప్రక్రియలో భాగస్వాములను చేయాలన్న సీఎం.
– దీనిపై ఓ రోడ్‌మ్యాప్‌ను కూడా తయారు చేయాలన్న సీఎం
– భూ సర్వే, రికార్డులు తదితర అంశాల్లో  దేశానికి ఒక దిక్సూచిగా రాష్ట్రం నిలవాలన్న సీఎం.
– అందుకనే సీనియర్‌ అధికారులను, సీనియర్‌ మంత్రులను ఇందులో భాగస్వాములుగా చేశామన్న ముఖ్యమంత్రి

ఈ సమీక్షా సమావేశానికి ఉపముఖ్యమంత్రి(రెవెన్యూశాఖ) ధర్మాన కృష్ణదాస్, పంచాయతీరాజ్‌ గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ,ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారు అజేయ కల్లాం,  సీఎస్‌ డాక్టర్‌ సమీర్‌ శర్మ, సీసీఎల్‌ఏ స్పెషల్‌ సీఎస్‌ జి సాయి ప్రసాద్, రెవెన్యూశాఖ స్పెషల్‌ సీఎస్‌ రజత్‌ భార్గవ, రెవెన్యూశాఖ కమిషనర్‌ సిద్దార్ధ జైన్‌ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

==================================================================
========================

31–03–2022,
అమరావతి.

వైయస్సార్‌ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్ష పథకంపై క్యాంప్‌ కార్యాలయంలో సీఎం శ్రీ వైయస్‌.జగన్‌ సమీక్ష.

సమగ్ర భూసర్వే కోసం అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించిన డ్రోన్‌ ని పరిశీలించిన సీఎం.

ఉపముఖ్యమంత్రి(రెవెన్యూశాఖ) ధర్మాన కృష్ణదాస్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారు అజేయ కల్లాం,  సీఎస్‌ డాక్టర్‌ సమీర్‌ శర్మ, సీసీఎల్‌ఏ స్పెషల్‌ సీఎస్‌ జి సాయి ప్రసాద్, రెవెన్యూశాఖ స్పెషల్‌ సీఎస్‌ రజత్‌ భార్గవ, రెవెన్యూశాఖ కమిషనర్‌ సిద్దార్ధ జైన్‌ ఇతర ఉన్నతాధికారులు హాజరు.